# Swayamsevaka Nadu

Singer: Vijaya Vipanchi

---

## TELUGU

స్వయంసేవకా నడూ కదం కదం కలిపి కదులు
జై భారత మాతంటూ జయమిక మనదేనంటూ

హిమధరాధరమ్ము భువిని ఉన్నతమై నిలిచినటుల
విధర్మీయ వికృతులను వేగమే పరిమార్చునటుల
స్వధర్మీయ స్వాభిమాన జ్వాలలు రగిలించునటుల
పాంచజన్యమటుల శంఖ నాదమ్మును పూరించగ || స్వయంసేవకా ||

సమతా మమతల వెలుపలి సర్వజీవ సంతుష్టిని
సప్తస్వర రసవాహిని సమపాళ్ళలో అందించగ
మధుమయ వంశీ చేకొని మనసుల నూగించు రీతి
సంఘ గంగ సందేశం దశదిశలా చాటంగా || స్వయంసేవకా ||

స్వార్థపరుల గుండెల్లో సమ్మెటలను మ్రోగించగ
శత్రుసేన మాతృభూమి నుండి పారద్రోలగా
సంఘటనా శస్త్రమిదే సంధించగ సమయమిదే
జాతి ఏకతా గీతిని ఆలపించు పదేపదే || స్వయంసేవకా ||

Generated by Vijayavipanchi